డోర్నకల్: చిల్కోడు ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మహబూబాబాద్: శనిగపురం ఆలయంలో రాముడి పాదుకలకు అభిషేకం చేస్తున్న దళిత హిందూ పరిషత్ బాధ్యులు

మహబూబాబాద్‌లోని శివాలయంలో ఎల్ఈడీ స్క్రీన్‌పై అయోధ్య రామయ్యను చూస్తున్న భక్తులు

జిల్లాల్లో మార్మోగిన రామనామ స్మరణ

- శోభాయాత్రలతో పులకించిన పల్లెలు, పట్టణాలు
- ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా బాల రాముడి ప్రాణప్రతిష్ఠ వేడుక వీక్షణ
- దేవాలయాల్లో అన్నదానాలు
- పూజల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ప్రజలు

తొర్రూరులోని పాటిమీద రామాలయంలో ఎల్ఈడీ స్క్రీన్‌పై అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠను వీక్షిస్తున్న భక్తులు

శివాలయంలో పూజలందుకుంటున్న సీతారామచంద్రస్వామి

మహబూబాబాద్ పట్టణంలోని రామమందిరంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

ఊరంతా రామమయం

గార్ల మండల కేంద్రంలో శోభయాత్రలో పాల్గొన్న రామ భక్తులు

అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ వేళ సోమవారం జిల్లా భక్తిపారవశ్యంలో మునిగిపోయింది. ఊరూరా, వాడవాడలా పండుగ వాతావరణం నెలకొన్నది. ఆధ్యాత్మిక శోభతో ఓలలాడింది. జై శ్రీరామ్..జై శ్రీరామ్ అంటూ శ్రీరాముడి నామస్మరణ మార్మోగింది. రామమందిరాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ క్రతువును దేవాలయల్లో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా వీక్షించి పరవశించిపోయారు. మహబూబాబాద్ పట్టణంలోని కన్యకాపరమేశ్వరి, వేణుగోపాలస్వామి, శివాలయం, గాయత్రీ టెంపుల్, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయాలు రామనామ స్మరణతో మార్మోగాయి. రామమందిరంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ దంపతులు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తొర్రూరు మండలం నాంచారిమడూర్ గ్రామంలోని శివాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లి గ్రామంలోని రాముల వారికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెముురుగొమ్ముల సుధాకర్‌రావు పట్టువస్త్రాలు అందజేశారు.

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

తొర్రూరు: నాంచారిమడూరు ఆలయంలో పూజలో పాల్గొన్న మాజీ మంత్రి దయాకర్‌రావు

పాఠశాల స్థాయి చెకుముకి పరీక్ష

కురవి, జనవరి 22 : జన విజ్ఞాన వేదిక ప్రతి ఏడాది నిర్వహించనున్న సైన్స్ సంబురాల్లో భాగంగా చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను కురవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు సోమవారం నిర్వహించారు. మండల స్థాయిలో ఈనెల 27న కురవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతుందని జిల్లా కన్వీనర్ విజయ్‌రాజ్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎండీ వహీద్, ఉపాధ్యాయులు శ్రీధర్, లక్ష్మయ్య, నరసింహాచారి, వెంకన్న, రవీందర్, ప్రభాకర్, కుమారస్వామి, విజయలక్ష్మి, జ్యోతి, కళావతి, ఉదయ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 22: గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని ప్రగతిశీల జీపీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాడియా బీకు అన్నారు. సోమవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. ఐదు నెలల నుంచి వేతనాలు రాక ఇబ్బంది పడుతున్నామని, ప్రభుత్వం స్పందించి వెంటనే వేతనాలను విడుదల చేయాలన్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, యాకయ్య, వెంకన్న, బలరాం తదితరులు పాల్గొన్నారు.

రేపు మండల సభ

కేసముద్రం, జనవరి 22: మండల పరిషత్ కార్యాలయంలో 24న ఉదయం 10.30గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రవీంద్రారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సకాలంలో హాజరు కావాలనారు.

పౌష్టికాహారం అందించాలి

నర్సింహులపేట, జనవరి 22 : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేయాలని సర్పంచ్ జొన్నగడ్డ యాదలక్ష్మి సూచించారు. సోమవారం పడమటిగూడెంలో పిల్లలకు అక్షరభ్యాసం చేయించి మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి సామాజిక తనిఖీలు

దంతాలపల్లి : ఉపాధి పథకం ద్వారా చేపట్టిన పనులపై నేటి నుంచి సామాజిక తనిఖీ నిర్వహిస్తామని ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో 2021 అక్టోబర్ నుంచి 2023 మార్చి వరకు రూ. 4.95కోట్లతో చేసిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహిస్తారన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, బేరువాడ కాపురస్తులగు శ్రీ కొండబోయిన పద్మ, భర్త : వెంకన్న, నివాసం: గ్రామం: బేరువాడ, మండలం: కేసముద్రం, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిస్టర్ గిఫ్ట్ దస్తావేజు నెం. 107/2019, తేదీ: 11-02-2019 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిస్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, బేరువాడ గ్రామ పంచాయతీ పరిధిలోని ఇ.నెం. 2-130/3 నకు చెందిన గృహ ఆర్.సి.సి. కప్పు గృహంతో సహా భాశీస్థలం విస్తీర్ణం: 537.77 చ.గ.లు, సమము 449.65 చ.మీ.లు గల దానికి హద్దులు తూర్పు: గ్రామ పంచాయతీ రోడ్డు, పడమర: లేదళ్ళ వెంకన్న గారి ప్లాటు, ఉత్తరం: కృష్ణ గారి ప్లాట్, దక్షిణం: ప్రభుయేసు ప్రార్థన మందిరము.

తేది. 18-01-2024

ఇట్లు: బి. ఆనంద్ కుమార్, అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, జంగిలిగొండ కాపురస్తులగు శ్రీ నలమాస రవి @ రవి, తండ్రి : ప్రభాకర్, నివాసం: గ్రామం: జంగిలిగొండ, మండలం: మహబూబాబాద్, జిల్లా మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిస్టర్ గిఫ్ట్ దస్తావేజు నెం. 5416/2022, తేది: 02-05-2022 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిస్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (5) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, జంగిలిగొండ గ్రామ పంచాయతీ పరిధిలోని ఇ.నెం. 1-155/4, విస్తీర్ణం: 234.47 చ.గ.లు సమము 196.04 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: మహబూబాబాద్ నుండి చిన్న గూడూరు పోవు R &B రోడ్డు, పడమర: ఇతరుల స్థలం, ఉత్తరం: కస్తూరి సోమయ్య గారి గృహము, దక్షిణం: నలమాస అరుణ గారి గృహము.

తేది. 18-01-2024

ఇట్లు: బి. ఆనంద్ కుమార్, అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

APGVB

హెడ్ ఆఫీస్: వరంగల్ ప్రాంతీయ కార్యాలయం: వరంగల్

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ క్రింద చూపబడిన ఖాతాదారులు మా శాఖలలో తమ బంగారు ఆభరణముల హామీపై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినను అప్పులు చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **తేది: 30.01.2024 మ॥ 3 గం॥ల నుండి 4 గం॥ల వరకు** ఆయా శాఖలలో బహిరంగ వేలం చేయబడును.

బంగారు ఆభరణముల వేలం మరియు వివరములు

శాఖ పేరు	ఖాతా నెంబరు	రుణగ్రహీత పేరు
మల్లంపల్లి	73197354349	బొమ్మరబోయిన ఈశ్వరమ్మ, ఇం.నెం. 2-31, దేవనగర్, మల్లంపల్లి, ములుగు
సిటీ రోడ్ కొత్త కమునిటీ	73196301885	మార్తా రష్మిక, ఇం.నెం. 16-3-835/1/A, ఫోర్ట్ వరంగల్, వరంగల్
సిటీ రోడ్ కొత్త కమునిటీ	73198079528	మార్తా రష్మిక, ఇం.నెం. 16-3-835/1/A, ఫోర్ట్ వరంగల్, వరంగల్
సిటీ రోడ్ కొత్త కమునిటీ	73205049066	మార్తా రష్మిక, ఇం.నెం. 16-3-835/1/A, ఫోర్ట్ వరంగల్, వరంగల్
రంగసాయిపేట	73196767595	అడెపు సంధ్యారాణి, ఇం.నెం. 17-4-192, URSU, కరీమాబాద్, వరంగల్
రంగసాయిపేట	73197489821	అడెపు సంధ్యారాణి, ఇం.నెం. 17-4-192, URSU, కరీమాబాద్, వరంగల్
కాశీబుగ్గ	73198204358	వంగరి విజయ్, ఇం.నెం. 16-02-1948, కరీమాబాద్, సుభాష్ రోడ్, వరంగల్
గార్ల	73195039431	తిప్పర్తపు రుతు, ఇం.నెం. 1-15, కోత్త పోచారం, గార్ల, మహబూబాబాద్
గార్ల	73197162022	బానోత్ భారతి, ఇం.నెం. 17-127, పూసల తాండ, మర్రిగూడెం, గార్ల, మహబూబాబాద్
గార్ల	73197188857	మట్టిపల్లి నాగరాజు, ఇం.నెం. 4-40, పాత పోచారం, గార్ల, మహబూబాబాద్
గార్ల	73210898230	మట్టిపల్లి నాగరాజు, ఇం.నెం. 4-40, పాత పోచారం, గార్ల, మహబూబాబాద్
గార్ల	73196985864	పల్లా సత్యవతి, ఇం.నెం. 2-74, వెంకటేశ్వర బజార్, గార్ల, మహబూబాబాద్
గార్ల	73197002759	ఎమ్మడి శంకర్, ఇం.నెం. 2-31, గోపాలపురం, గార్ల, మహబూబాబాద్
కుమార్‌పల్లి	73197532108	ఒగ్గుల రామచంద్రశేఖర్, ఇం.నెం. 4-6-235/1, బద్ద భవన్, కుమార్‌పల్లి, హన్మకొండ
కుమార్‌పల్లి	73197633821	షెహనాజ్ భాబూన్, ఇం.నెం. 11-24-225, పోచమైదాన్, వరంగల్
కుమార్‌పల్లి	73197884048	రామగిరి దేవేందర్, ఇం.నెం. 3-4-158, కొత్త రాయ్‌పురా, హన్మకొండ, వరంగల్
మర్రిపెడ	73203432020	బొమ్మకంటి రమణ, ఇం.నెం., వీసంపల్లి, మర్రిపెడ, మహబూబాబాద్
మర్రిపెడ	73208496283	చినల లలిత, ఇం.నెం., వీసంపల్లి, ఎల్లంపేట్, మర్రిపెడ, మహబూబాబాద్
మర్రిపెడ	73213294214	కుప్పాల జ్యోతి, ఇం.నెం. 1-153, విస్సంపల్లి, మర్రిపెడ, మహబూబాబాద్
మర్రిపెడ	73213696399	ఆకుల కలమ్మ, ఇం.నెం. C-12, కొత్తూరు రాంపురం, మర్రిపెడ, మహబూబాబాద్
మర్రిపెడ	73215065190	బొమ్మ నాగలక్ష్మి, ఇం.నెం., వీసంపల్లి, మర్రిపెడ, మహబూబాబాద్

షరతులు: 1) ఖాతాదారులోగా ఎవరైనా బ్యాంకు వారి నోటీసులు ఏ కారణము చేతనైనా అందని యెడల నోటీసు తిరిగివచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 2) ఖాతాదారులు ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3) తాకట్టుదారు ఇదే చివరి నోటీసుగా భావించి బకాయిలు చెల్లించగలరు, తదుపరి ఆక్షేపణలు అంగీకరించబడవు. 4) వేలం నందు పాల్గొనదలచినవారు PAN కాపీతో EMD క్రింద **రూ.10,000/-లు తేది: 30.01.2024 ఉ॥ 10 గం॥ల నుండి 11:30 గం॥లలోపు** పైన తెలిపిన ఆయా శాఖలలో చెల్లించి వేలంలో పాల్గొనగలరు. 5) హెచ్చు పాటాదారులు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 6) ఎటువంటి కారణం లేకుండా వేలం రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు బ్యాంకు వారికి అధికారము కలదు. 7) వివరములకు ఆయా శాఖాధిపతులను బ్యాంకు పని వేళలలో సంప్రదించగలరు.

తేది: 22.12.2023 సం/- రీజినల్ మేనేజర్

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్
- ప్రజావాణికి 82 దరఖాస్తులు

మహబూబాబాద్, జనవరి 22 : ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. సోమవారం ఆయన కలెక్టరేట్‌లో ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించి అనంతరం మాట్లాడారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి ఎన్నో వ్యయప్రయాసల కోర్చి ప్రజలు తమ సమస్యలను విన్నవించుకుంటున్నారని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి మొత్తం 82 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. డోర్నకల్ పట్టణానికి చెందిన మాద లావణ్య పట్టణ శివారులోని బంకట్‌సింగ్‌తండా, టంకుతండా వద్ద తమ వ్యవసాయ భూమిని సీతారామ ప్రాజెక్టుకు నిర్మాణం కోసం అధికారులు తీసుకున్నారని, నష్టపరిహారం చెల్లించాలని వినతి పత్రం అందజేశారు. కేసముద్రం మండలం కోరుకొండపల్లి, మహమూద్‌పట్నం గ్రామాలకు చెందిన రైతులకు వారసత్వంగా సంక్రమించిన భూములు గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారికి కేటాయించారని, తమకు నష్టపరిహారం మాత్రం అక్కడ ఉన్న భూముల విలువకు తక్కువ ఇప్పించారని, నిజనిర్ధారణ చేసి భూముల విలువకు తగ్గట్లుగా పరిహారం ఇప్పించాలని వినతపత్రం అందజేశారు. తొర్రూరు మండలం హరిపిరాల గ్రామ శివారు భీముతండాకు చెందిన జాటోత్ గోపాల్ తన అన్న కొడుకు భూమిలోని హద్దురాళ్లను తీసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు.

వృద్ధుడి నుంచి ఫిర్యాదు స్వీకరిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్

క్రీడల్లో రాణించాలి

పెద్దవంగర, జనవరి 22: యువత క్రీడల్లో రాణించాలని సర్పంచ్ దీపికా స్వామి అన్నారు. సోమవారం మండలంలోని బొమ్మకల్ గ్రామంలో క్రికెట్, వాలీబాల్ కిట్లను యువతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఐలయ్య, మాజీ ఎంపీటీసీ వెంకట్రామయ్య, పంచాయతీ కార్యదర్శి నరేశ్‌కుమార్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గంగాధర్, సమ్మయ్య, శ్రీనివాస్, రవి, ప్రవీణ్, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న డాక్టర్ భానుప్రకాశ్

సీహెచ్‌సీలో తనిఖీలు

గార్ల, జనవరి 22 : కాయ కల్ప కార్యక్రమంలో భాగంగా సోమవారం సీహెచ్‌సీని జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారి భానుప్రకాశ్ తనిఖీ చేశారు. దవాఖానలోని పరికారలు, ఆపరేషన్ థియేటర్, కాన్పుల గది, ఎమర్జెన్సీ వార్డు, ఆక్సిజన్ ప్లాంట్‌ను తనిఖీ చేశారు. కార్యక్రమంలో జయశంకర్ భూపలపల్లి జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్, డీసీహెచ్ఎస్ వెంకట్రాం, రమేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

డోర్నకల్, జనవరి 22 : చిల్కోడు మోడల్ స్కూల్‌లో 6వ తరగతి, 7, 8, 9, 10వ తరగతుల్లో ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సీహెచ్ కృష్ణభాను సోమవారం తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లకు, 7నుంచి 10వ తరగతికి ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 4న ఉదయం, 7నుంచి పది తరగతల వారికి మధ్యాహ్నం పరీక్ష ఉంటుందన్నారు. telangana ms.egg.gov.in లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రైతులందరూ విద్యుత్ బిల్లులు చెల్లించాలి

దంతాలపల్లి, జనవరి 22: రైతులు, వినియోగదారులు విద్యుత్ బిల్లులను చెల్లించాలని విద్యుత్ శాఖ డీఈ మధుసూదన్ తెలిపారు. మండలంలోని గున్నెపల్లి గ్రామంలో సోమవారం సిబ్బంది విద్యుత్ బిల్లులు వసూలు చేస్తుండగా, ఆయన పరిశీలించి మాట్లాడారు. మండలంలో మొత్తం 7వేల మంది రైతులు వ్యవసాయ మోటర్లు వినియోగిస్తున్నారని, ఇప్పటి వరకు 4500 మంది మాత్రమే బిల్లులు చెల్లించారని అఆన్నరు. మిగిలిన వెంటనే చెల్లించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు సబ్సిడీ కోసం కుల ధ్రువీకరణ పత్రంతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏఈ జహుర్ పాషా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రాజెక్ట్‌ను చూపుతున్న విద్యార్థిని, గైడ్ టీచర్

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక

మహబూబాబాద్ రూరల్, జనవరి 22: జిల్లాస్థాయిలో ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో కమ్యూనికేషన్, రవాణా అనే ఉపఅంశంలో సీనియర్ విభాగం నుంచి కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఏ సజని, ఏ ఇందు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం రమేశ్ తెలిపారు. ప్రాజెక్ట్ గైడ్ టీచర్‌గా ఝాన్సీ వ్యవహరించినట్లు చెప్పారు.

వెన్నారంలో రాజకీయ శిక్షణ తరగతులు

డోర్నకల్, జనవరి 22: సీపీఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు సోమవారం వెన్నారం గ్రామంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వీరయ్య మాట్లాడుతూ.. మూడు రోజులపాటు జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జీ నాగయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శెట్టి వెంకన్న, మండల కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

దంతాలపల్లి, జనవరి 22: గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సిబ్బందితో ఏర్పాటు చేసిన సమవేశంలో ఆయన మాట్లాడారు. వివిధ కారణాలతో ఐదు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సంఘం తొర్రూరు డివిజన్ కార్యదర్శి సెంగెం యాకయ్య, ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ కార్యదర్శి ప్రవీణ్, సైదులు, అశోక్, మురళి, యాకయ్య, మల్లేశ్, మంగమ్మ, శ్రీను పాల్గొన్నారు.

నేటి నుంచి సామాజిక తనిఖీ

నర్సింహులపేట, జనవరి 22 : ఉపాధి పథకంలో మండలంలోని గ్రామాల్లో జరిగిన పనులపై మంగళవారం నుంచి సామాజిక తనిఖీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బీ భారతి తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. 22 గ్రామాల్లో 2021 అక్టోబర్ నుంచి 2023 మార్చి వరకు జరిగిన రూ.7కోట్లు పనులపై ఎస్సార్పీ నర్సయ్య, డీఆర్‌సీ ఆధ్వర్యంలో తనిఖీ ఉంటుందన్నారు. 18 నెలలకు సంబంధించిన ఉపాధి కూలీల మస్టర్లు, పనుల రికార్డులను తనిఖీ బృందం సభ్యులకు అందించాలన్నారు.

గణిత జ్ఞానంతోనే దేశం అభివృద్ధి

మండల నోడల్ ఆఫీసర్ బుచ్చయ్య

తొర్రూరు, జనవరి 22: దేశాభివృద్ధి గణిత జ్ఞానంపైనే ఆధారపడి ఉందని మండల నోడల్ ఆఫీసర్ మహంకాళి బుచ్చయ్య అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని ఆర్యభట్ట హైస్కూల్‌లో జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ జిల్లాశాఖ అధ్యక్షుడు మచ్చ సోమయ్య అధ్యక్షతన తెలంగాణ గణిత ఫోరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాన్ని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్‌రావుతో కలిసి ఆవిష్కరించారు. తెలుగు విభాగంలో ప్రథమ కే సాత్విక్ జడ్పీహెచ్ఎస్ చిన్నగూడూరు, ద్వితీయ కే అనూష జడ్పీహెచ్ఎస్ ఆలేరు, తృతీయ స్థానంలో బీ సాధన జడ్పీహెచ్ఎస్ పుల్లూరు, ఇంగ్లిష్ మీడియం ప్రథమ స్థానంలో పీ కౌశల్ జడ్పీహెచ్ఎస్ కంబాలపల్లి, ద్వితీయ స్థానం ఏ సజని జడ్పీహెచ్ఎస్ కంబాలపల్లి, తృతీయ స్థానం కే ఉదయ్‌కుమార్ జడ్పీహెచ్ఎస్ ఆలేరు, ప్రత్యేక కేటగిరీలో ప్రథమ స్థానం పీ కీర్తన టీఎస్ఎంఎస్ మహబూబాబాద్, ద్వితీయ స్థానం పీ సాయివెంకట్ మరిపెడ, తృతీయ స్థానం వీ లక్ష్మి టీఎస్ఎంఎస్ మహబూబాబాద్ నిలిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రామసహాయం శ్రీధర్‌రెడ్డి, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు బండారు నరేందర్, సీహెచ్ ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించారు. పెద్దవంగర మండల నోడల్ అధికారి బుధరపు శ్రీనివాస్, టీఎంఎఫ్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి మాధవాచారి, కోశాధికారి ఆర్ శ్రీధర్‌రెడ్డి, వాసవీ క్లబ్ బాధ్యులు గౌరీ శంకర్, బిజ్జాల అనిల్ పాల్గొన్నారు.

బహుమతి అందిస్తున్న నిర్వాహకులు

ఎకరానికి రూ.కోటి ఇవ్వాలి

కేసముద్రం, జనవరి 22: ఎన్‌హెచ్-163లో గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.కోటి చొప్పున పరిహారం చెల్లించాలని కోరుకొండపల్లి రైతులు ఆర్ఎ సొజన్యకు సోమవారం వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. వారసత్వంగా వస్తున్న భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని, గ్రీన్ ఫీల్డ్ హైవే రావడం వల్ల ఉపాధి కోల్పోతున్నామన్నారు. రైతుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎకరాకు రూ. కోటి ఇవ్వాలని భూమికి బదులు భూమి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు దాసరి యాకయ్య, ఎసల్ల వెంకన్న, సురేశ్, శ్రీనివాస్, వీరయ్య, విజేందర్, సురేందర్, కుమార్ పాల్గొన్నారు.

దాడి కేసులో ముగ్గురి అరెస్టు

నెల్లికుదురు, జనవరి 22 : దాడి కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన వివరాలు వెల్లడించారు. ఎస్సై కథనం ప్రకారం...మండలంలోని బంజర గ్రామానికి చెందిన బానోత్ నెహ్రూ, మాలోత్ యాకూబ్, గుగులోత్ సతీశ్‌ను అదే గ్రామానికి చెందిన బానోత్ క్రాంతి కుమార్ తనకు రావాల్సిన కూలీ డబ్బులు ఇవ్వమని ఈనెల 19న అడిగాడు. దీంతో ముగ్గురు క్రాంతిపై కత్తితో దాడి చేసి గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, సోమవారం బానోత్ నెహ్రూ, యాకూబ్, సతీశ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

గడువులోగా బియ్యం అంద